పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 30:** పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరుగనున్న ఈ సమావేశానికి వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు హాజరవుతారని ఆమె తెలిపారు.

# జీవకోటికి మొక్కలు ఆధారం: కలెక్టర్ నాగరాణి





● బేతపూడి ఉన్నత పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -30:** జీవకోటికి మొక్కలు ఆధారమని, మానవుల మనుగడకు మొక్కలు విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.భీమవరం మండలం బేతపూడి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జెసి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు మన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బేతపూడి మెయిన్ రోడ్డు పక్కన మొక్కలు నాటి అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం వస్తున్నా పకృతి ప్రేమికులు, వృక్ష ప్రేమికులు ఎంత ఉత్సాహంగా కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రాణాధారమైన వాయువును అందిస్తుంది అన్నారు. మొక్కలను నాటకపోతే భవిష్యత్తులో మానవుని మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. అనేక ప్రయోజనాలను మనకు అందిస్తున్న మొక్కను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వేల కొలది మొక్కలు వివిధ కారణాలతో నాశనం అయిపోతున్నాయని, వాటిని భర్తీ చేయడంలో ప్రతి వ్యక్తి బాధ్యత వహించాలన్నారు. అందరూ చేయి చేయి కలిపి మన వాతావరణాన్ని, మన ఆరోగ్యాన్ని మనమే నిర్మించుకునేలా పెద్ద ఎత్తున మొక్కలు నాటి ప్రతి ప్రాంతాన్ని సుందరవనంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ మొక్కలు నాటడం తేలికైన పనిఅని, వాటిని పెంచడం కష్టమైనా శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. చెట్టు తల్లి కంటే గొప్పదైనదని, పచ్చని పశ్చిమగోదావరిలో చెట్లు పెంచితే మరింత ఆరోగ్యంతో పాటు శోభనిస్తాయన్నారు. పెరటిలో నాటే మొక్కలకు వారి పిల్లల పేర్లు పెట్టి శ్రద్ధగా పెంచాలన్నారు. పర్యావరణం సమతుల్యంగా ఉండాలంటే దానికి చెట్టే కారణం అన్నారు. భీమవరం నియోజకవర్గంలో వేలాది చెట్లు పెంచడానికి మీ వంతు సహకారం అవసరమన్నారు. ఒక మొక్క పెరిగి మహావృక్షమై నీడనివ్వడంతో పాటు, ప్రాణవాయువుని కూడా ఇస్తుందని గుర్తుంచుకోవాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకున్నయని సీజన్ తో సంబంధం లేకుండా వాతావరణంలో వేడి పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు 50 శాతం మేర పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. నాటిన మొక్కకు వారి తల్లి పేరును పెట్టి సంరక్షించుకోవాలన్నారు. విద్యార్థులు వారి పుట్టినరోజున ఒక మొక్కను నాటి పెంచే అలవాటు చేసుకోవాలన్నారు. రానున్న రెండు, మూడు మాసాలు జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.తొలుత భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఆవరణలోని జాతీయ నాయకులకు, తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసారు. చివరిగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా విద్యార్థులకు, గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమవరం ఇంచార్జ్ ఆర్డిఓ ఎం.అచ్యుత్ అంబరీష్, గ్రామ సర్పంచ్ తిరుమల యామినీ దేవి, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశ కిరణ్, డ్వామ ఏపీడి పి.సుజాత, భీమవరం తాహసిల్దార్ రావి రాంబాబు, ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, మండల అధ్యక్షులు మేక శ్రీనివాసరావు, రావూరి లాజర్, స్థానిక ప్రజాప్రతినిధులు కె.నాగేశ్వరరావు, శేఖర్, రమేష్, ఎంఈఓలు, వైద్య, రెవిన్యూ, ఐ సి డి ఎస్, డ్వామా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

పెన్ పవర్ ప్రతినిధితో జగ్గంపేట ఎస్ఐ రఘునాధరావు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 30:** సెప్టెంబర్ 7వతేదీన నిర్వహించే గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు అన్నారు. శుక్రవారం ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనాలకు మీ సేవలో చలానా చెల్లించి ఎన్ఓసీ, క్యూఆర్ కోడ్ పొందాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే స్థలం, అసోసియేషన్ పేరు, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం, మండపం ఎత్తు, నిమజ్జనం తేదీ, వాహనం వంటి తదితర వివరాలన్నీ తెలపాలన్నారు. అధికారులు పరిశీలనకు వచ్చిన సమయంలో అనుమతి పత్రాలు, క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలన్నారు. ఎటువంటి శాంతి భద్రతలు, మతపర సంఘర్షణల సమస్యలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్ఐ రఘునాధరావు తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయండి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :**సెప్టెంబర్ 7న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో నిమజ్జన వినాయక వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులకు సూచించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లోని కోర్టు హాలు సమావేశ మందిరంలో వినాయక చవితి, నిమజ్జన ఉత్సవాల నిర్వహణపై జేసీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని ఘాట్ ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సమీక్షించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణానికి హాని కలవకుండా శాంతియుతంగా జరుపుకునే విధంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉత్సవ కమిటీలు, శాంతి సంఘాల వారిచే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. విగ్రహాల తయారీకి రసాయన రంగులను వాడకుండా సహజసిద్ధమైన రంగులను వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్టించేలా ఉత్సవ కమిటీలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. నవరాత్రులకు గణేష్ ఆలయాలు బహిరంగ ప్రదేశాల్లో రోడ్లపై విగ్రహాలను ప్రతిష్టించడం కొరకు సంబంధిత శాఖలు రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు,విద్యుత్, అగ్నిమాపక శాఖలో నుంచి అనుమతి పొంది తర్వాత మాత్రమే కమిటీ విగ్రహ ప్రతిష్ట చేయాలని ఆయన సూచించారు. ఈ వేడుకలకు బాణాసంచా కాల్చడం నియంత్రించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు కాలుష్య నియంత్రణ మండలి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జనంకు ముందు నిమజ్జనం తర్వాత నీటి కాలుష్య శాతాన్ని కాలుష్య నియంత్రణ మండలి పరీక్షించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు జేసీ సూచించారు.

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు జేసీకి వివరించారు. ఘాట్ల వద్ద స్టేజ్, తాగునీటి స్టాళ్ల ఏర్పాటు, బారికేడింగ్, హైడ్రాలిక్ క్రేన్లు, ఎల్ఈడి లైటింగ్, ఫ్లడ్ లైట్లు, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం,స్టేజి నిర్మాణాలు మొదలైన ఏర్పాట్లను చేపడుతున్నట్లు కార్పొరేషన్ అధికారులు జేసీకి వివరించారు.

ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 7వ తేదీన వినాయకచవితి పర్వదినం మొదలుకానుందని, తొలిరోజు నుంచే ఘాట్ల వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలన్నారు. వినాయక చవితి మొదలైన మొదటి రోజు 7వ తేదీ, మూడో రోజు 9వ తేదీ, ఐదో రోజు 11వ తేదీన సామూహిక నిమజ్జనం చేయడానికి ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం వున్నందున అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎక్కువ కెపాసిటీ గల క్రేన్లను ఘాట్ల వద్ద అందుబాటులో వుంచాలని ఆదేశించారు. విగ్రహాల ఏర్పాటు, విద్యుత్, మైక్ పర్మిషన్లు ఎప్పటిలాగా ముందుగా అనుమతులకు దరఖాస్తులు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.నిమజ్జనానికి విగ్రహాలు తరలించే మార్గల్లో విద్యుత్ తీగలు విగ్రహాలకు అడ్డురాకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్ల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను జేసీ ఆదేశించారు. ఘాట్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా గజ ఈతగాళ్లను, పడవలను అందుబాటులో ఉంచాలని ఫైర్, మత్స్యశాఖ అధికారులకు సూచించారు. నగరంలో విగ్రహాల నిమజ్జనం సమయంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎఎస్పీలకు సూచించారు. ఘాట్ల వద్ద మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. నగర గణేష్ ఉత్సవ సమితి సభ్యులు చేసిన పలు సూచనలను కూడా జేసీ పరిగణలోనికి తీసుకుని, అందుకనుగుణంగా అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో డీఆర్వో డా.డి.తిప్పేనాయక్, పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు, కాకినాడ ఆర్డీవో ఈట్ల కిషోర్ , పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్అండ్‌బి, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు, నగర గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణ రాజు, పూర్వపు అధ్యక్షులు గౌరవ సలహాదారులు దువ్వూరి సుబ్రహ్మణ్యం, కన్వీనర్ యామినీ రెడ్డి మాలకొండయ్య, కాకినాడ రూరల్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్ కాకినాడ సిటీ సాలిగ్రామ లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ బీచ్ పార్క్ సందర్శకులకు అనువుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :**కాకినాడ రూరల్ మండలంలోని వాకలపుడి వద్దనున్న ఎన్టీఆర్ బీచ్ పార్క్ సందర్శకులకు అనువుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తో కలిసి పంచాయతీ, సర్వే, పర్యాటకశాఖ, శిల్పారామం అధికారులతో కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ రెండు నాటికి వాకలపుడి వద్దనున్న ఎన్టీఆర్ బీచ్ పార్క్ సందర్శకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. హరిత రిసార్ట్స్ ను కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ రహిత, పర్యావరణ సహిత, క్లీన్ అండ్ గ్రీన్ గా నిర్వహించాలని సందర్శకులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరింగ ఓ,ఎం ఆపరేటర్ ను కలెక్టర్ ఆదేశించారు. శిల్పారామం, బీచ్ ఫ్రంట్ పర్యాటక ప్రదేశాల వద్ద ఎవరికి కేటాయించని ప్రభుత్వ భూముల వివరాలు సర్వే నెంబర్లతో సహా, క్షుణ్ణంగా సర్వే చేసి సమర్పించాలన్నారు. శిల్పారామం వద్ద మంచి నీటి వసతి కల్పించడంతో పాటు సందర్శకుల సంఖ్య పెంచాలన్నారు. ఈ సమస్యను సెప్టెంబర్ 20 నాటికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.

సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, సర్వే ఏడి బి.లక్ష్మీ నారాయణ, పర్యాటకశాఖ రీజినల్ డైరెక్టర్ వి.స్వామినాయుడు, డివిజినల్ మేనేజర్ పవన్ కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తూర్పుగోదావరి జిల్లా పర్యటకశాఖ అధికారి వెంకటాచలం, డీఈ సత్యనారాయణ, ఏఈ వెంకటేష్, శిల్పారామం ప్రతినిధి మోహన్ తేజ ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# రహదారి తవ్వేశారు - నిర్మించడం మరిచారా?

**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 30** :నలుగురు తిరిగే రహదారిని తవ్వేసారని, నూతనంగా నిర్మించవలసిన రహదారి కల్వర్టు మరిచారా అని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్న సంఘటన ఇది. మండలంలోని చవిటి దిబ్బలు ప్రధాన రహదారి ప్రక్కన గ్రామంలోనికి వెళ్లే సిమెంట్ రోడ్డు ఉండేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాములో గడప గడపకు కార్యక్రమములో డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండలంలో లోయర్ పార్ట్ లో ఉన్న 11 పంచాయితీల పనులను ఒకే కాంట్రాక్టర్ తీసుకున్నాడని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల కారణంగా పనులు నిలిపివేశారని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు మొదలు పెట్టారని, నిర్మాణం పనులు పూర్తి చేయకుండా మధ్యలో వదిలేశారని గ్రామస్తులు తెలిపారు.



చవిటి దిబ్బల గ్రామంలోనికి వెళ్లే రహదారి తవ్వేయడంతో చుట్టూ తిరిగి వెళ్ళవలసి వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ రహదారిని తవ్వేసి సుమారు రెండు నెలలు కావస్తుందని, నేటికీ నిర్మాణ పనులు మొదలు పెట్టలేదని గ్రామస్తులు అంటున్నారు. ఇకనైనా ఇంజనీరింగ్ అధికారులు స్పందించి వెంటనే రహదారి లో కల్వర్టు నిర్మాణం పూర్తి చేయించ గలరని గ్రామస్తులు కోరుచున్నారు.

# నేడు పింఛన్ల పంపిణీలో కూటమి నేతలు పాల్గొనాలి-మంత్రి సుభాష్



**కాజులూరు, పెన్‌పవర్,ఆగస్టు30:**నేడు నియోజకవర్గంలో పంపిణీ చేయనున్న పెన్షన్ పింపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ నాయకులకు సూచించారు.ఆదివారం సెలవు రావడంతో ఒక రోజు ముందుగానే సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఈమేరకు ప్రతీ ఒక్కరూ సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా శుక్రవారం ఆయన మీడియాకు తెలిపారు.టీడీపీ జనసేన,బీజేపీ నాయకులు లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందించేందుకు.సహకరించాలని మంత్రి సూచించారు.

# పెరుగుతున్న జ్వరాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టిన డా.అన్నపూర్ణ, డా.సుచందన

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 30:** పెరుగుతున్న జ్వరాలను నియంత్రిచే చర్యలలో భాగంగా మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.పి.అన్నపూర్ణ, డా.పి.సుచందనల ఆధ్వర్యంలో తిరుగుడుమెట్ట, రావూరుపాడు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. అన్నపూర్ణ మాట్లాడుతు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వరాలపై సర్వే నిర్వహిస్తూ, జ్వరాలు రాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహనా కల్పిస్తూ, జ్వర కేసులను గుర్తించి తగిన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. అవసరమైన వారిని ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ వైద్య శిబిరాల ద్వారా 110 మంది రోగులకు చికిత్స అందించటం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఈ.ఓ ఎస్.రమేష్, ఎం.పి.హెచ్.ఎస్ బి.కృపావరం, ఇతర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణాన్ని కాపాడుకుందాం...

ఎమ్మెల్యే నల్లమిల్లి.



**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 30.** సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

అనపర్తిలో శ్రీ రామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో మరియు అనపర్తి సావరం లలో మిషన్ హరితాంధ్రప్రదేశ్ "లో భాగంగా వన%శీ% -మనం" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలు యువత భాగ్యస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, అనపర్తి టౌన్,అనపర్తి సావరం నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గోన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 30:** వేగేశ్వరపురం గ్రామంలోని జూనియర్ కళాశాలలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు మాట్లాడుతూ మొక్కలు నాటడం చిన్నతనం నుండి విద్యార్థిని విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. మొక్కల వలన సమాజంలో జీవిస్తున్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా చెట్ల యొక్క ప్రాముఖ్యతను, అవసరాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, మండల పరిషత్ కార్యాలయ ఏఓ రామారావు, సీనియర్ అసిస్టెంట్ అమ్మిరాజు, ఏపిఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి డి.ఎస్.సి.శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది సర్పంచ్ పరశురామారావుని శాలువాతో సన్మానించడం జరిగింది.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 30 :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ఉందని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పెంచి బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. ప్రకృతి నుండి వచ్చే ఆక్సిజన్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఉన్నారు. మొక్కల పెంపకాన్ని బంధువుల వలె చూసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు నియోజకవర్గ పరిధిలో రెండు లక్షలు వరకు మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, జడ్పిటిసి సభ్యులు మల్లం వసంతరావు, మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము,



కూటమి నాయకులు సిరి శ్రీనివాసరావు, పదం వెంకటకృష్ణ ,రాయి సుబ్బారావు, పాఠశాల హెచ్ఎం చంద్రావతి, తహసిల్దార్ బి సందీప్ గౌడ్, ఎంపీడీవో కే కృష్ణ ప్రసాద్, ఉపాధి ఏపీవో జాన్ వెస్లీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామంలో పల్లె నిద్ర

పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న రావులపాలెం రూరల్ సి ఐ.విద్యాసాగర్,ఎస్సై ఎస్ శ్రీనివాస్.





**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 30:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు, ఆదేశాల తో కోనసీమ జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఉత్తర్వుల వు తో గురువారం రాత్రి ర్యాలీ గ్రామంలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ ఆత్రేయపురం ఎస్సై ఎస్. శ్రీనివాస్ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మహిళల పట్ల జరిగే నేరములు భద్రత, సైబర్ నేరాల గురించి, ఆర్థికమైన నేరాల గురించి ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలని గంజాయి, నాటు సారాయి మొదలగు మత్తు పానీయాలు సేవించడం వలన ఏ విధంగా నష్టాలు కలుగుతాయో రూరల్ సీఐ . విద్యాసాగర్ ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలిపారు. అనంతరం ఎస్సై ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన జరిగే ఉపయోగాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలలు మాట్లాడి మంచి సమాజానికి కృషి చేయాలని శాంతిభద్రతలు పరిరక్షణకు తమ వంతు సాయం చేయాలని కోరారు.

## వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన అటవీశాఖ అధికారులు....





- మొక్కలు నాటండి-భావితరాన్ని కాపాడండి.
- రేంజ్ అధికారి-దుర్గా కుమార్ బాబు..

**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు30:** మండలంలో ఇందుకూరుపేట గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో వనమహోత్సవం కార్యక్రమం అటవీ శాఖ రేంజ్ అధికారి దుర్గా కుమార్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం,ప్రతిజ్ఞ చేసి, పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి,అటవీ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సిరసం సత్యవేణి,ఎంపీపీ కుంజం మురళి, మండల అధ్యక్షుడు మరి చెట్ల వెంకటేశ్వరరావు, మాగాపు బాబురావు,చారపు వెంకటరాయుడు,విద్యా కమిటీ చైర్మన్లు వీరభద్ర రామకృష్ణ, అరవింద్,కారం పోచమ్మ, కూటమి నాయకులు,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముత్యాలరావు,సిబ్బంది, విద్యార్థులు,పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి...

ఎంపీడీవో డి.ఎన్.రత్నకుమారి.



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు30:** మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని దేవిపట్నం ఎంపీడీవో డి.ఎన్.రత్నకుమారి,తెలిపారు. సెప్టెంబరు 1 ఆదివారం సెలవు రోజు కావడంతో ఆగస్టు 31న ఇంటింటికీ తిరిగి పెన్షన్లు పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేసామని తెలిపారు.పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో సచివాలయం పంచాయతీ అధికారులు,వీఆర్వోలు పాల్గొంటారని తెలిపారు.పెన్షన్ లబ్ధిదారులు తమ ఇళ్ల వద్ద ఉండి పెన్షన్ తీసుకోవాలని తెలిపారు.ఎవరైనా లబ్ధిదారులు పెన్షన్లు అందుకోని పక్షంలో సెప్టెంబరు 2న లబ్ధిదారులకు అందిస్తామని ఎంపీడీవో రత్నకుమారి,తెలిపారు.

## 278 తాబేళ్లు అమలాపురం నుండి ఒరిస్సాలోని 79 కు తరలిస్తుండగా పట్టుబడి



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 30:** లక్కవరం అటవీ క్షేత్ర పరిధిలో సుకుమామిడి నార్త్ బీట్ నందు ఫారెస్ట్ అధికారులు నైట్ పెట్రోలింగ్ చేస్తుండగా మహేంద్ర స్కార్పియో వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ %ూా20ాణ%3789 అనుమానాస్పద స్థితిలో ఉండుట గమనించి తనిఖీ చేశారు. ఈ వాహనంలో 8 గోనే సంచులును గమనించియున్నారు. ఈ గొనే సంచులను అటవీఅధికారులు ఓపెన్ చేయగా అందులో తాబేలు ఉండటం గమనించినారు. తాబేళ్లను లెక్కించగా మొత్తం 278 తాబేలు ఉన్నాయి, వాటిలో 33 తాబేలు చనిపోగా 245 తాబేలు బ్రతికి ఉన్నాయి. పంచుల సమక్షంలో ముద్దాయిలను కార్తీక్ మండల్, బలిన సాయి కృష్ణ, వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. అటవీ అధికారులు ఈ నేరములో ఉపయోగించబడిన వాహనాన్ని మరియు తాబేలను సీజ్ చేసి అటవీ కార్యాలయానికి తరలించినారు. ఈ కేసు చేదనలో కే సత్యనారాయణ రాజు, డి.ఆర్.ఓ సుకుమామిడి సెక్షన్, కే రామదాసు, ఫారెస్ట్ బీట్ అధికారి, ఇంచార్జి సుకుమామిడి నార్త్ బీట్, మరియు తూలుగొండ బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 30.** వన మహోత్సవం మండలకేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యలయం నందు సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి ఏవీఎస్ రాఘవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఎంపీపీ పాయం రంగమ్మ,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,స్థానిక సర్పంచ్ హేమంత్ గాంధీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని హరితాంధ్ర కోసం అడిగేద్దాం అంటూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని అన్నారు.చెట్లను, అడవులను నరకడం పర్యావరణ సమతుల్యతలో మార్పులు రావడం వలన వయనాడ్ వంటి ప్రళయాలు సంభవించి ప్రాణ,ఆస్తి నష్టానికి మనమే కారణభూతులమవుతున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని అన్నారు.మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలని అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్



రాష్ట్రాన్ని పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో మోహిని విజయలక్ష్మి,టిడిపి మండల ప్రెసిడెంట్ బారపాటి ప్రకాష్ రావు,జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై పి నవీన్ కుమార్ ని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 30 :** పోలీస్ డిపార్ట్మెంట్ కి మీడియాకి సమన్వయం అవసరమని జీలుగుమిల్లి ఎస్ఐ పి నవీన్ కుమార్ అన్నారు .శుక్రవారం ఎస్సై పి నవీన్ కుమార్ ని ప్రెస్ క్లబ్ సభ్యులు కలిశారు. ఎస్సై పి నవీన్ కుమార్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన అన్నారు. .ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిలా మీడియా పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి మీడియా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొంతు రామారావు, ఆర్గనైజర్ మద్దిశెట్టి ఏసుబాబు, కార్యదర్శి నక్క శ్రీను, సభ్యులు దూసరి లోకేష్, మేకల మంగరాజు, బొంతు రాంబాబు, బూరుగుపల్లి మహేష్ పాల్గొన్నారు.

## నేడే సామాజిక పెన్షన్లు పంపిణీ




**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 30 :** మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను శనివారం ఉదయం 5 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో ఆఫీసులో పంచాయతీ కార్యదర్శులకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, మహిళా పోలీసులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. శుక్రవారం బ్యాంకు నుండి సామాజిక పింఛన్లకు సంబంధించిన అమౌంట్ డ్రా చేయించడం జరిగిందని, శనివారం ఉదయమే పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి జన్ మన్ గ్రామసభలు నిర్వహించాలని, ఓడిఎఫ్ సర్వే వేగవంతం చేయాలని, ప్రతి పంచాయతీలో శానిటేషన్ 100 రోజులు కార్యక్రమం జరిపించాలని, ఎస్ డబ్ల్యు పిసి షెడ్స్ మనుగడలోనికి తీసుకురావాలని, ప్రతి గ్రామములో వాటర్ టెస్టింగ్ చేయించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం మండల హెడ్ క్వార్టర్స్ లో సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వారాంతపు సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఈవో (పి ఆర్ అండ్ ఆర్ డి ) శివకుమార్, పంచాయతీ కార్యదర్శిలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారని తెలిపారు.

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసిన టీడీపీ మండల నాయకులు


**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 30:** సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తెల్లం, దుర్గాప్రసాద్ ను కలిసి, వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియపరిచిన చింతూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.



తుర్రం చిన్నముత్తయ్య, తుర్రం తమ్మయ్య, తుర్రం బాబురావు, తుర్రం అశోక్ కుమార్, దొర, సవలం రమేష్, మర్యాద పూర్వకంగా కలిశారు ,

# మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడగలం





ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 30:** గోకవరం మండలం భూపతిపాలెం గురుకుల పాఠశాల ఆవరణలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై మొక్కలు నాటారు. ముందుగా విద్యార్థులు, నాయకులతో వనమహోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గురుకుల పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్, వంటశాలలు, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మంగా వనమహోత్సవం హరితాంధ్రప్రదేశ్ స్థాపనే ధ్యేయంగా ఈ కార్యక్రమం తీసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. 150 కొబ్బరి మొక్కలు 50 రకాల వివిధ పళ్ళ మొక్కలు నాటడం జరిగిందని దీనిపై ఏపీవో శ్రద్ధ తీసుకుని ఐదు నెలల కాలం పరిరక్షించాలని కోరగా ఏపీవో అప్పలరాజు రెండు సంవత్సరాలు ఈ మొక్కల పరిరక్షణ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తీసుకుంటామని తెలియజేశారు. ప్రతి నాయకుడు, ప్రతి విద్యార్థి, ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అందులో భాగంగా తమ ఇంటి వద్ద ప్రతి ఒక్కరు మొక్క నాటి తనకు ఫోటో పెట్టాలని కోరారు. గురుకుల పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు అంచెలంచెలుగా ఏర్పాటు చేసుకుంటూ వెళ్తానని విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదువుకుని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, అడపా భరత్ బాబు, ఘంజింగం సత్తిబాబు, జడ్పిటిసి దాసరి రమేష్, దాసరి తమ్మన్న దొర, మంగ రౌతు రామకృష్ణ, స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు, వైస్ చైర్మన్ రాజీవ్, సర్పంచులు అడపా వెంకట్రావు, విదుదల అర్జున్ రావు, కమ్మెలవెంకటేశ్వరరావు, దాసరి సీతారామకృష్ణ, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఎస్ఓ, ఏపీవో పిఎస్ అప్పలరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, గురుకుల పాఠశాల విద్యా కమిటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని ఆంధ్రప్రదేశ్ పవన్ కళ్యాణ్ ఆశయం

- జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :** మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని భావించి ఆ దిశగా ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తన పుట్టినరోజున అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని ఆశిస్తున్నారని జనసేన పార్టీ నగర శాఖ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా మొక్కల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు ఆక్సిజన్ కొనే పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి ముందు మొక్క నాటాలని అన్నారు. వృక్ష సంపద ఆధారంగానే భవిష్యత్తులో మానవాళి మనుగడ సాధ్యమని సత్యనారాయణ తెలిపారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పుట్టిన పార్టీ టీడీపీ

- రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఏసుదాసు వెల్లడి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :** రాష్ట్రంలో ఉన్న బీద, బలహీన, బడుగు వర్గాల కోసం స్వర్గీయ ఎన్టీ రామారావు 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు తెలిపారు. శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ముచ్చటిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఓ నిర్మాణాత్మకైనా, నిర్ణయాత్మకమైన పార్టీగా అభివృద్ధి చెందినది దాస్ తెలిపారు. గత 43 సంవత్సరాలుగా పార్టీ అనేక కష్ట సమయాలు దాటుకుని ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అంటూ స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించబడిన తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన నిలబడుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రాన్నిఅభివృద్ధి పదములో నడిపిస్తూ ముందుకు వెళుతోంది అని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ పేదవాడి కోసం కిలో రెండు రూపాయలు బియ్యము, పక్కా ఇల్లు నిర్మాణము, జనతా వస్త్రాలు పంపిణీ సంక్షేమ పథకాలు చేపట్టారని గుర్తు చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర అభివృద్ధికి విజన్ 2020 పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో మన్ననలు పొందారని దాస్ తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలక పార్టీ చేస్తున్న తప్పులకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల తరపున అండగా నిలిచిన పార్టీ టిడిపి అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరము భీద, బలహీన, బడుగు వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని దాసు స్పష్టం చేశారు. గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ పెట్టిన పథకాలతో పాటు అన్నా క్యాంటీన్లు, విద్య, వైద్య ఆరోగ్యం, వంటి సంక్షేమ పథకాలు, పక్కా రోడ్లు, తాగునీరు, సాగునీరు, పరిశ్రమలు ఏర్పాటు వంటి అనేక విషయాలు పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఏసుదాస్ తెలిపారు. ఐటీ రంగాన్ని దేశములో సముచ్ఛిత స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనా కాలంలో రాష్ట్రం 20 సంవత్సరాలు ఆర్థికంగా వెనక్కి పోయిందని ఆ లోటు మళ్లీ తీర్చవలసిన బాధ్యత టిడిపి ప్రభుత్వం పై ఉన్నదని ఏసుదాసు స్పష్టం చేశారు.

## ఉద్యమం లా చెట్లను పెంచాలి

- వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :** పెరుగుతున్న పట్టణీకరణ, వాహనాల కాలుష్యం, కలుషిత వాయువుల వలన అనేక వ్యాధులు సంభవిస్తున్నందున ప్రతి ఒక్కరు మొక్కలను ఒక ఉద్యమంగా నాటాలని వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు అనే నినాదంతో నేడు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటేందుకు ఆదేశించిందని అన్నారు. అందులో భాగంగా బోటు క్లబ్ ఉద్యానవనంలో మొక్కలు నాటినట్లు అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు ,రాజు తదితర వాకర్స్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఇన్ఫెక్షన్ కు గురికాకుండా ఎలా జాగ్రత్త పడాలి అనే అంశంపై సెమినార్





**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :** గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సెమినార్ హాల్ నందు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో నర్సింగ్ స్టాఫ్ అందరికీ హాస్పటల్లో విధులు నిర్వహించే సమయంలో ఇన్ఫెక్షన్ గురికాకుండా ఎలా జాగ్రత్త పడాలి అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. హాస్పటల్లో విధులు నిర్వహించే సమయంలో ఇన్ఫెక్షన్ బారిన పడడం జరుగుతుందని అయితే ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఎలా ఉండాలో కొందరు డాక్టర్లు వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ పి వి ప్రసన్న కుమార్ హెచ్ ఓ డి మైక్రో బయాలజీ డాక్టర్ కే యం ఉమా మంజుల అసోసియేట్ ప్రొఫెసర్ అనస్థీషియా డాక్టర్ పి యశోదమ్మ హెచ్ ఓ డి మెడిసిన్ డాక్టర్ నిర్మల గ్రేస్ అసోసియేట్ ప్రొఫెసర్ మైక్రో బయాలజీ డాక్టర్ ఎం యమునా రాణి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ వై సురేఖ మొదలైన వారు ఈ కార్యక్రమంలో నర్సులను ఉద్దేశించి ప్రసంగించారు.


# ప్రత్యేక హెూదా అడగడానికేంటి..

- కూటమికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం సూటి ప్రశ్న




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 30:** ఉమ్మడి పొత్తులతో అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రం లోనూ అధికారంలోకి వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఎందుకు అడగడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.ఎన్.వి గోపాలన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ కేంద్రంలో తక్కువ సీట్లను సాధించి భాగస్వాములపై ఆధారపడి టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన నిరంకుశత్వ, మతోన్మాద విధానాలను శరవేగంగా అమలు చేస్తుందన్నారు. రాజ్యాం గాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని వేగవంతం చేసిందని తెలిపారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు పూర్తయిన కాలంలో అధికారంలో ఉన్నది బీజేపీనే అని గుర్తు చేశారు. బిజెపి తన అధికార సమయంలో అత్యధిక భాగస్వామ్యం టీడీపీతో ఉందని తెలిపారు. మూడో సారి టిడిపి కూటమిపై ఆధారపడిన మోడీని మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తారని రాష్ట్ర ప్రజలు భావిస్తే, రాష్ట్రంలో అధికార పార్టీలు మాత్రం యధావిధి గానే మోడీకి శిరస్సు వంచాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి అప్పుగా ఇచ్చిన నిధులతోనే టీడీపీ కూటమి సంబరపడి పోవడం హాస్యాస్పదమ న్నారు. టిడిపి కూటమి పొత్తును ఉపసంహరించు కుంటే మోడీ ప్రభుత్వం కుప్పకూలు పోతుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితు ల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రత్యేక హెూదా, పోలవరం నిధుల సాధన, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు వంటి ప్రధానమైన డిమాండ్లను నెరవేర్చ డానికి ఎందుకు సిద్ధపడటం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్రత్యేక హెూదాని అడగకపోవడం అంటే రాష్ట్ర ప్రజలను మోసం చెయ్యడమే అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తెచ్చే అన్ని చట్టాలను అమలు చేసినందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో వెళ్లడం ఆందోళనకరమన్నారు. ఇళ్ళకు స్మార్ట్ మీటర్లను పెట్టాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల మోటర్లకు కూడా స్మార్ట్ మీటర్లు భిగించడాన్ని వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోబోమని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన అన్ని హక్కులను పోరాడు సాధించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రజలందరితో ఐక్య ఉద్యమాలను చేపడతా మని హెచ్చరించారు.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పై అవగాహన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 30:** విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలను వెలికితీయటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఏపీ నిట్ రీసెర్చ్, కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్ తెలిపారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఏఐసిటీఈ, విద్యా మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యులు శ్రీ ఫణీకృష్ణ కర్రి కోఆర్డినేటర్ గాను, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్ వ్యహహరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అంకుర పరిశ్రమలను ఏర్పాటు చేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులతో ముందుకురావాలన్నారు. సెప్టెంబర్ 9న నిర్వహించే ఇంటర్నల్ కాంపిటేషన్ కార్యక్రమానికి 30 టీము ల వరకు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశాలున్నాయని చెప్పారు. నవంబరులో కేంద్ర ప్రభుత్వం గ్రాండ్ ఫైనల్ కార్యక్రమాన్ని నిర్వహించి విజేతల వివరాలను ప్రకటిస్తుందని తెలిపారు. విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు ఎదుర్కొం టున్న సమస్యలు, సవాళ్ళపై వినూత్న పరిష్కారమార్గాల అన్వేషణకు కృషి చేయాల్సి ఉంటుందని చెప్పారు . ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.లక్ష, ద్వితీయ స్థానం సాధించిన టీమ్ కు రూ. 50 వేలు చొప్పున నగదు బహుమతులను కేంద్ర ప్రభుత్వం అందజేయ నుందని వివరించారు.

## 20 లీటర్ల సారా స్వాధీనం-వ్యక్తి అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 30 :** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారున సారా తయారు చేస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో సారా బట్టి తో పాటు సారా కాసేందుకు నిల్వ ఉంచిన 600 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. సారా తయారీకి పాల్పడుతున్న చీకట్ల త్రిమూర్తులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఏడుగురికి రూ.70వేలు జరిమానా



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 30:** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా జగ్గంపేటలో ఎస్సై టి.రఘునాథరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుపడిన వారిపై కేసులు నమోదు చేశారు. వారిని శుక్రవారం పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జి.కృష్ణ శేషచార్య ఏడుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 70 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## వడ్డిగూడెం పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలు

- విద్యా కమిటీ చైర్మన్,గాముత్యాల సురేష్,కుమార్




**వి.ఆర్.పురం పెన్.పవర్. ఆగస్టు.30**
మండలపరిధిలోని పదకొండుపంచాయితీ గ్రామాల్లో ఇటీవల జరిగినపాఠశాలలో విద్యాకమిటీఎన్నికలు విద్యార్థితల్లి దండ్రులు ఉపాధ్యాయులు ద్వారాఎన్నికలు నిర్వహించారు. వడ్డిగూడెం ప్రభుత్వపాఠశాలో విద్యాకమిటీ ఎన్నికలు అనివార్యకారణాల వలనజరగలేదు. 29వ. తేదీన గురువారం పాఠశాలవిద్యాకమిటీ ఎన్నికలుప్రశాంతంగానిర్వహించారు. పాఠశాలవిద్యాకమిటీ చైర్మన్,గాముత్యాల సురేష్,కుమార్, ఏకగ్రీవంగాఎన్నికయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత పర్యావరణానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి







- కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :**భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించేలా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,దీని ద్వారా సమాజానికి మేలు చేసినవారం అవుతామని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్య అతిథులుగా హాజరై, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేడు వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకరం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాకినాడ పార్లమెంటు పరిధిలోని ప్రతి గ్రామంలోను మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, సురక్షితమైన పర్యావరణాన్ని అందించేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా కాలుష్యం ఆవరించి ఉందని, విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా సమాజానికి మేలు చేసిన వారం అవుతామన్నారు.ఈ మొక్కలను కాపాడుకుంటూ భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.అనంతరం జేఎన్టీయూ అల్లూమినియం ఆడిటోరియంలో కళాశాల విద్యార్థులతో ప్రత్యేక సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేఎన్టీయూ రెక్టార్ రమణ, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, అటవీ శాఖ అధికారులు హాజరయ్యారు.

వన మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా సబ్ డివిజనల్ అటవీ శాఖ అధికారిణి అనూష ..అందరితోను ప్రతిజ్ఞ చేయించారు. వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా గత నాలుగు రోజులుగా జిల్లా అటవీశాఖ ద్వారా సుమారుగా 40 వేల మొక్కలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. మొక్కలు నాటడం,పచ్చదనం, పర్యావరణ ఆవశ్యకతను విశిష్టతను వివరిస్తూ శంఖవరం ఏపీ మోడల్ స్కూల్ కి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని స్వాతి, కాకినాడ ఎండోమెంట్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎం.జయలక్ష్మి ఉపన్యాసించారు. గ్రీన్ ఫీల్డ్ అంధుల పాఠశాల విద్యార్థులు "చెట్టమ్మా చెట్టమ్మా- పచ్చాని చెట్టమ్మా, నువు లేక మానవ మునుగడ లేనేలేదోయమ్మా"..అంటూ పాడిన పాట సభలోని అందరిని విశేషంగా ఆకట్టుకుంది. పర్యావరణ ప్రాముఖ్యతను తెలియపరుస్తూ అటవీ శాఖ రూపొందించిన పోస్టర్ ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేఎన్టీయూ రెక్టార్ రమణ, కమిషనర్, భావనా, జేసీ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తన పాఠశాల, కళాశాల విద్యాభ్యాసం రోజులు గుర్తుకు వచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునేందుకు పచ్చదనం, చెట్టులు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచాలని లక్ష్యంతో ఈ వనమహోత్సవ కార్యక్రమాన్ని చెప్పడం జరిగిందన్నారు. జాతీయ అటవీ విధానాన్ని అనుసరించి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం ప్రకారం 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలన్నారు. కానీ రాష్ట్రంలో 29.3 శాతం అటవీ ప్రాంతం మాత్రమే ఉందన్నారు. అటవీ ప్రాంతాన్ని, పచ్చదనాన్ని పెంచే దిశగా 2016లో మిషన్ హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వనమహోత్సవం, ప్రకృతి పిలుస్తుంది వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. జేఎన్టీయూ రెక్టార్ రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం కాకినాడ జేఎన్టీయూలో వివిధ రకాల మొక్కల పెంపకానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావనా పేర్కొన్నారు. జీరో వేస్ట్ నగరంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు సాయి శక్తుల కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. వనమహోత్సవం యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. ప్రస్తుత రోజుల్లో అందరి గృహాల దగ్గర మొక్కలు నాటే స్థలం లేకుండా పోతుందని జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం మితిమీరి పోయిందని, ప్లాస్టిక్ ని నిర్వీర్యం చేయడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు వినూత్న ఆలోచనలతో కొత్త ప్రాజెక్టుల రూపకల్పనకు కృషి చేయాలన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ వెంకటలక్ష్మి మాట్లాడుతూ కాకినాడలో పచ్చదనాన్ని అభివృద్ధి చేసేందుకు అందరూ కృషి చేయాలి అన్నారు. పట్టణీకరణ అభివృద్ధి చెందడంతో మొక్కలు నాటే స్థలం తగ్గిపోతుందని ఆమె తెలిపారు. మొక్కలు పెంపకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఆమె తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా ఆ మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి కృష్ణారావు, సోషల్ ఫారెస్ట్రీ రేంజ్ ఆఫీసర్ సత్యప్రభ, కాకినాడ రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మజ, కాకినాడ డివిజన్ అటవీ శాఖ సిబ్బంది, జిల్లా అటవీ శాఖ అధికారులు, జేఎన్టీయూ విద్యార్థిని విద్యార్థులు, ఆదిత్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 30:**జ్వర పీడిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.ఎన్.వి గోపాలన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు వంటి జ్వరాలతో ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకర మన్నారు. ఎన్నడూ లేనంతగా జిల్లాలో జ్వరపీడిత ప్రాంతాలు పెరిగి ప్రాణాలు కోల్పోయారని అవేదన వ్యక్తం చేశారు. అలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ముంపు ప్రాంతాల్లో కాలుష్యాన్ని అరికట్టాలన్నారు. ఎప్పటికప్పుడు శానిటేషన్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు పగడ్బందీగా నిర్మించాలని కోరారు. దళితులకు స్మశాన వాటికలు కేటాయించాల న్నారు. మైదానం ప్రాంత గిరిజనులైన యానాదులు, చెంచులు, ఎరుకల కాలనీల అభివృద్ధిపై మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వర్షాలు వల్ల నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని బలరాం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, చింతకాయల బాబురావు, కేతా గోపాలన్, డి.కళ్యాణి, పీవీ ప్రతాప్, బి.వాసుదేవరావు, కౌరు పెద్దిరాజు, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 30:** మండల పరిధిలోని తిరుపతి గ్రామంలోని శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానం వరలక్ష్మీదేవి నామస్మరణతో మార్మోగింది. శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా దేవస్థానంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక వేదికపై వరలక్ష్మీ దేవిని కొలువుదీర్చి అర్చకుల ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం మహిళలతో అమ్మవారి అష్టోత్తర శతనామ పూజలు ఆచరింపజేశారు. అనంతరం పండితులు వరలక్ష్మీదేవి వ్రత కథను చదివి వినిపించారు. సుమారు 15 వందల మంది మహిళలు పాల్గొన్న ఈ వ్రతంలో అమ్మవారి రూపు, పూజా సామగ్రిని అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి నారాయణచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలో మ్నెక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

- ప్రభుత్వఅధికారులు,ప్రజాప్రతినిధులు,పార్టీల నాయకులు






**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.30**
మండలంలోని రేఖపల్లి,పంచాయితీ పరిధిలోని అటవీశాఖ, మండలప్రజాపరిషత్,తహసీల్దారు,ప్రభుత్వ కార్యాలయాల ప్రాగణంలో శుక్రవారంసంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు,వివిధపార్టీల నాయకులు ఆద్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగామ్నెక్కలు నాటడం జరిగింది.ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమతమగృహలు వద్ద మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడేబాధ్యత ప్రతిఒక్కరూ పైన ఉందని అన్నారు.ప్రకృతి నుండి వచ్చే ఆక్సిజన్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని,తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,ప్రభుత్వఅధికారులు,వివిధపార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పితాని వెంకట్ చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ

**పెనుమంట్ర, పెన్ పవర్,ఆగస్టు-31:**
ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 7:30 ని.కు ఆచంట మండలం కోడేరు గ్రామంలో, 8:30 ని కు పెనుగొండ మండలం చినమల్లం గ్రామంలో పాల్గొంటారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 30:** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వరలక్ష్మీదేవి నామస్మరణతో మార్మోగింది. శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా దేవస్థానంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ చేబ్రోలు రామ్మోహనరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక వేదికపై వరలక్ష్మీ దేవిని కొలువుదీర్చి అర్చకుల ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం మహిళలతో అమ్మవారి అష్టోత్తర శతనామ పూజలు ఆచరింపజేశారు. అనంతరం పండితులు వరలక్ష్మీదేవి వ్రత కథను చదివి వినిపించారు. సుమారు నాలుగు వందల మంది మహిళలు పాల్గొన్న ఈ వ్రతంలో అమ్మవారి రూపు, పూజా సామగ్రిని అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో



**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 30 :** వన మహోత్సవంలో భాగంగా ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో ఎంపీడీవో కే. బాపన్న దొర శుక్రవారం మొక్కను నాటారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు వనం మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. మండలంలోని పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలలోను, ఖాళీ ప్రదేశాలలోనూ మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించ వలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం : తహసిల్దార్ సయ్యద్

- మట్టపర్రులో సివిల్స్ రైట్స్ డే పై అవగాహన సదస్సు

**పో దూరు, పెన్ పవర్, ఆగస్టు -30:**
ప్రతి ఒక్కరికి చట్టాలు పై పూర్తి అవగాహన అవసరం అని తహసిల్దార్ సయ్యద్ మౌలాన ప్రాజెక్ట్ అన్నారు. మట్టపర్రు సచివాలయంలో శుక్రవారం సివిల్స్ రైట్స్ డే పురస్కరించుకుని సర్పంచి దొమ్మేటి శ్రీను అధ్యక్షతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు రాజ్యాంగం చట్టాలను పొందుపరిచిందన్నారు. హక్కులతో పాటు చట్టాలను పరిరక్షించవలసిన బాధ్యత మన అందరిపై ఉంది అన్నారు. సర్పంచి దొమ్మేటి శ్రీను మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించకుండా ఉండాలంటే ముందుగా చట్టాలు తెలుసుకోవడం ముఖ్యమైనది అన్నారు. ప్రతినెల చట్టాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సివిల్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కందుల రాంబాబు, ఎంఈఓ సూర్యనారాయణ,




సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి

- మండల విద్యాశాఖధికారి పుల్లయ్య



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, ఆగస్ట్ 30 :** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సామర్లకోట మండల విద్యాశాఖాధికారి-2 పి. పుల్లయ్య అన్నారు. సామర్లకోట పట్టణ పరిధిలో స్థానిక అయోధ్య రామపురంలోని పిఎంశ్రీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎంఈవో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో పుల్లయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ పుట్టినరోజు వంటి ప్రత్యేకమైన రోజుల్లో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. హెచ్ఎం సాయిరామకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్న నేపథ్యంలో విద్యార్థి దశ నుంచి మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్డులకు పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణపై అవగాహన కల్పించారు. ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎకో క్లబ్ కన్వీనర్ ఏ.ఎల్ వి. కుమారి, వి. రాజు, జి. గోవిందు, కె. అరుణ, కె.వి.వి. సత్యనారాయణ, కె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు: సర్పంచి బేబీ మహాలక్ష్మి

- జిన్నూరులో అవగాహన సదస్సు



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -30:** బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారికి కఠిన చర్యలు తప్పవని సర్పంచి జమ్మూ బేబీ మహాలక్ష్మి సూచించారు. పోడూరు మండలం జిన్నూరు గ్రామ సచివాలయంలో సర్పంచి జమ్మూ బేబీ మహాలక్ష్మి అధ్యక్షతన బాల్య వివాహాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పుచ్చకాయ రవి,ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమతులసి మాట్లాడుతూ బాల్య వివాహ చట్టం -2006 గురించి, బాల్య వివాహం చేయటం వలన జరిగే నష్టాల గురించి, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని బాల్య వివాహ విరోధక కమిటీ సభ్యులకు తెలిపారు. బాల్య వివాహాలు చేసిన, ప్రోత్సహించిన అట్టి వారికి పడే శిక్షలు, ఫోక్సో చట్టం గురించి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా కమిటీ బాధ్యత వహించాలని తెలియజేశారు. సర్పంచి జమ్ము బేబీ మహాలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. తల్లిదండ్రులు తొందరపడి వివాహాలు చేసి ఇబ్బందులు తెచ్చుకోకూడదని సూచించారు. బాల్య వివాహాలు చేసి శిక్షార్హులు కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చొప్పల బాబ్జి, ఉపాధ్యాయురాలు కమల సుభాషిణి, ఎస్ఎంసి మెంబర్ ఎం పద్మ, వార్డ్ మెంబర్ రెడ్డి పుష్పవతి, యూత్ మెంబర్ తాడి అన్నాజీ, అంగన్వాడి టీచర్ రావూరి సూర్యకుమార్, జి ఎం ఎస్ కే టి భవాని, పి గంగాభవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ జాబితా పరిశీలన

- కవిటం, పి.పోలవరం, కొమ్ము చిక్కాలలో తహసిల్దార్ పర్యటన



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -30:** ఓటు ప్రాముఖ్యతను ఓటర్లు గుర్తించాలని కోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సూచించారు. పోడూరు మండలంలోని కవిటం, పి పోలవరం, కొమ్ము చిక్కాల గ్రామాలలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన వాటర్ జాబితాను సిద్ధం చేసేందుకు స్థానిక బూత్ స్థాయి అధికారులు వీఆర్వోలు పరిశీలిస్తున్నారన్నారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించి పూర్తి వివరాలను అందించాలని ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కందుల రాంబాబు, స్థానిక వీఆర్వోలు, బూత్ లెవెల్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీని బలోపేతం చేయండి




**కుక్కునూరు,పెన్ పవర్,ఆగస్ట్ 30:** శాఖ సమేవేశాల ద్వారా కుక్కునూరు మండలంలో సీపీఐ పార్టీని పటిష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేయాలని ఏలూరు జిల్లా సెక్రటరీ మన్నవ.కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు.శుక్రవారం శాఖ కార్యదర్శి కల్లూరి. భీమయ్య అధ్యక్షతన జిన్నెలగూడెంలో శాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ఏజెన్సీలో శాఖ సమావేశాలను పకడ్బందీగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి ప్రతి కమ్యూనిస్టు సైనికుడిగా పనిచేయాలని సూచించారు.సెప్టెంబర్ ఒకటి నుంచి ఆరో తేదీ వరకు నిత్యావసర వస్తువుల ధరల పెంపుపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కుక్కునూరు మండల సీపీఐ పార్టీ కార్యదర్శి మైసాక్షి.వెంకటాచారి,గిరిజన సంఘం నాయకులు,పోలవరం నియోకవర్గ కార్యదర్శి కారం.మారయ్య జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు శ్యామల,జిల్లా కౌన్సిల్ సభ్యులు కొన్నే.లక్ష్మయ్య , సోమరాజు తదితరలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు హరితాంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలి ఎంపీ హరీష్ మాధుర్






**అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 30**
. శుక్రవారం ఉదయం అమలాపురం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, అమలాపురం పి గన్నవరం ఎమ్మెల్యేలు అయితా బత్తుల ఆనందరావు గిడ్డి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ఇతర జిల్లా అధికారులు , విద్యార్థులు పాల్గొని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడవుల పెంపకం ఆవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ... ఈరోజు నాటిన మొక్కలు చెట్లు గా మారి రేపటి తరానికి ఉపయోగపడతాయని.. భవిష్యత్ తరాల గురించి ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం ఈ వన మహోత్సవ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందన్నారు. విపరీతంగా పెరిగిపోతున్న పట్టణాలు నగరాల లో చెట్లు లేక కాలుష్యం అధికమై ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని.. పిల్లలందరూ తమ ఇళ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వపరంగా సహాయం అందిస్తామన్నారు. ప్రకృతిని రక్షించుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.
అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ.. మన జీవితాల్లో చెట్లు అడవుల ప్రాముఖ్యతను అందరికీ తెలియజేసేందుకే రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 2014-19 లో కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నీరు చెట్టు అనే పథకాన్ని ప్రారంభించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని గుర్తు చేశారు. పిల్లలందరూ చదువులతో పాటు ఆరోగ్యం కూడా పెంపొందించుకోవాలని తెలిపారు. చెట్లు ఉంటేనే ఆక్సిజన్ లభిస్తుందని తద్వారా ఆరోగ్యంగా ఉంటామని పాఠశాల విద్యార్థులందరూ తమ ఇళ్ల లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అమలాపురం జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.
పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రమంతటా పచ్చదనంతో ఉండాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని ఆ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.
వనమహోత్సవం అంటే అటవీ పండుగ అని.. చెట్ల యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకత ఏంటో తెలుసుకుంటారనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఒక మొక్క నాటితే అది 100 సంవత్సరాలు జీవిస్తూ అందరికీ ఆరోగ్యాన్ని అందిస్తుందని అందరూ చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు.
జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా భావితరాల కోసం ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా అమలాపురం జిల్లా పరిషత్తు బాలుర పాఠశాల ఆవరణలో 100 మొక్కలు నాటామని 260 మొక్కలు విద్యార్థులకు ఇచ్చి తమ ఇళ్ల వద్ద నాటాలని సూచించామని జిల్లా అటవీ అధికారి ఎం వి వి ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, అమలాపురం మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, అమలాపురం ఆర్డీవో జి కేశవర్ధన్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి ఎం వి వి ప్రసాద్ రావు, ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గ్రామ దేవత పైడి మల్లమ్మ తల్లి జాతర తీర్థ మహోత్సవాలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 30:** పెద్ద వీధిలో వేంచేసి ఉన్న గ్రామ దేవత పైడి మల్లమ్మ తల్లి జాతర తీర్థ మహోత్సవాలు భక్తులు వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ప్రతియేటా శ్రావణమాసంలో నిర్వహించే జాతర గురువారం రాత్రి ప్రారంభం కాగా శుక్రవారం పురవీధుల్లో అమ్మవారిని ఊరేగిస్తూ వైభవంగా తీర్థ మహోత్సవం నిర్వహించారు. శ్రావణ శుక్రవారం తెల్లవారుజాము నుంచే మహిళలు భారీ సంఖ్యలో పైడి మల్లమ్మ తల్లి గుడికి విచ్చేసి ధూప దీప నైవేద్యాలతో పూజాధికాలు నిర్వహించి, అమ్మవారికి పసుపు కుంకుమ చీర సమర్పించి భక్తులు తమ భక్తి ప్రపత్తులతో మొక్కులు తీర్చుకున్నారు. తీర్థ మహోత్సవంలో భాగంగా మధ్యాహ్నం ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపులో గరగనత్యాలు, శక్తి వేషాలు, తీన్మార్ డప్పుల మోత తో పురవీధులు దద్దరిల్లాయి. భారీ ఎత్తున బాణసంచా కాలుస్తూ డీజే శబ్దాలకు యువకులు కేరింతల మధ్య చేసిన డాన్సులు పురప్రజలను అలరింప చేశాయి. ఒక ప్రక్క బోరున వర్షం కురుస్తున్న లెక్క చేయక భక్తులు ఊరేగింపు వెంట ఉత్సాహంగా , అత్యంత వైభవంగా అమ్మవారి తీర్థ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో మహిళలు, భారీ సంఖ్యలో యువకులు పాల్గొనడం విశేషం.



# నేత్రదానంపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ షాన్ మోహన్




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్టు 30 :** 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సంధర్బంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ, బాదం బాలకృష్ణ 'ఐ' బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రచురించిన నేత్రదాన అవగాహనా బోర్డులు, పోస్టర్లు, ప్రతిజ్ఞా పత్రాలను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని వేల మంది కార్నియల్ అంధులు కంటిచూపు లేక చీకటిలోనే ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి, తద్వారా మన జిల్లాను అంధత్వ రహిత జిల్లాగా మార్పు చేసేందుకు ఈ విషయంపై అవగాహన కలిగించుకొనేందుకు అవగాహన బోర్డులు పత్రాలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు.'ఐ' బ్యాంక్ చైర్మన్ డాక్టర్ దామెర విజయలక్ష్మి మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆగష్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు విద్యాలయాలను, పలు ముఖ్య ప్రదేశాలలో నేత్రదాన అవగాహన శిబిరాలు ద్వారా లఘు చిత్రాలు ప్రదర్శించి నేత్రదాన అవగాహన పత్రాలు అందజేస్తామని, తద్వారా ప్రజలంతా అపోహలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలనన్నారు. ఇప్పటి వరకు ఈ 'ఐ' బ్యాంక్ ద్వారా 7076 కార్నియాలు సేకరించి ఉపయోగించినట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ పివి ప్రసాద్, 'ఐ' బ్యాంక్ సెక్రటరీ డాక్టర్ బాదం బాలకృష్ణ, కోశాధికారి దాసరి సాయికృష్ణ, ట్రస్టీ పైడా సోమేశ్వరరావు, 'ఐ' బ్యాంక్ సిబ్బంది నానాజీ, రవి, నాని, రామ్ కుమార్, వీరేంద్ర, జిల్లా అంధత్వ నివారణా సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, యోగేశ్వరి, వనజ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేసిన సహకరించిన నేరమే: సర్పంచి సువర్ణరాజు

- పోడూరు, జగన్నాథపురంలో సదస్సులు





**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -30:**
బాల్య వివాహాలు చేసిన, సహకరించిన చట్టరీత్య నేరమని పోడూరు సర్పంచి శెట్టిబత్తుల సువర్ణ రాజు అన్నారు. ఐసిడిఎస్ పోడూరు సూపర్వైజర్ కె. మోహన్ రాణి ఆధ్వర్యంలో పోడూరు మండలం పోడూరు, జగన్నాథపురం సర్పంచులు శెట్టిబత్తుల సువర్ణ రాజు, గుడాల శిరీష చంటి అధ్యక్షతన బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి సువర్ణరాజు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక నష్టాలు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలను నియంత్రించడం అందరి బాధ్యత అన్నారు. జగన్నాథపురం సర్పంచి శిరీష చంటి మాట్లాడుతూ బాల్య వివాహాలను నియంత్రించేందుకు చట్టాలలో అనేక మార్పులు తీసుకొచ్చారు అన్నారు ఫోక్స్ చట్టం, సవరణ చట్టం ద్వారా బాల్యవివాహాలు చేసిన వారితో పాటు దానికి సహకరించిన వారికి కటించర్లు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాల నిరోధక అధికారుల కమిటీ సభ్యులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మోహన్ రాణి బాల్య వివాహ చట్టం -2006 గురించి బాల్య వివాహం చేయటం వలన జరిగే నష్టాల గురించి, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసిన మరియు ప్రోత్సహించిన అట్టి వారికి పడే శిక్షలు గురించి ఫోక్సో చట్టం గురించి తదితర విషయాలపై అవగాహన కల్పించి గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా కమిటీ బాధ్యత వహించాలని తెలియజేశారు. తల్లిదండ్రులు తొందరపడి వివాహాలు చేసి ఇబ్బందులు తెచ్చుకోకూడదని సూచించారు. బాల్య వివాహాలు చేసి శిక్షార్హులు కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది,అంగన్వాడి వర్కర్స్, డ్వాక్రా సి ఎ లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

- ఎంపీపీ కృష్ణారెడ్డి
- జడ్పిటిసి బేబీ రత్నం

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 30:** మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం పోక్స్ పేట అటవీ రేంజ్ అధికారి కరుణాకర్ ఆధ్వర్యంలో75 వ వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటి వద్ద పచ్చదనం సింగారించుకొనేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రేంజ్ అధికారి కరుణాకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను,మొక్కల గురించి అవగాహన కల్పించారు. తొలిత విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో తాహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో బి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ గంగాదేవి,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే కృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కే బుల్లియమ్మ, సర్పంచ్ కె అక్కమ్మ,జనసేన పార్టీ అధ్యక్షుడుకే సిద్దు,బిజెపి నాయకులు కే వెంకటేశ్వర్లు దొర, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుజాత,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు బీ నూకరాజు, అప్పారావు,వరలక్ష్మి, ఎఫ్ బి ఓ లు జగదీష్,సుభద్ర,పద్మ, మాణిక్యం,శ్రీను, ప్రశాంత్ కుమార్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.










# విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దుతా.

• ఎమ్మెల్యే వేగుళ్ళ.

**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 30:** విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గం గా మండపేట ను తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశర్వరావు పేర్కొన్నారు. రాయవరం లో కొత్తగా ఏర్పాటుచేసిన మూడు కొత్త ట్రాన్స్ ఫార్మర్ లను శుక్రవారం వేగుళ్ళ జోగేశర్వరావు ప్రారంభించారు. తొలుత రాయవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన వనం మనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం రాయవరం ఎస్.సి పేట, గ్రామ పంచాయితీ, మెయిన్ రోడ్ లలో ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్ ఫార్మర్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 82 ట్రాన్ ఫార్మర్ ల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు. రాయవరం గ్రామానికి ఐదు ట్రాన్స్ ఫార్మర్ లు అవసరం కాగా ప్రస్తుతం మూడు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటుచేశామని వెల్లడించారు. త్వరలో మరో రెండు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రమాదభరితంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లు తొలగించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు విద్యుత్ సమస్యలు ఏమున్నా అధికారులు లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా సత్యనారాయణ, మల్లిపాల గోవిందు, మామిడాల వెంకన్నబాబు, చంద్రమల్ల చందు, గ్రామశాఖ అధ్యక్షులు వెలుగుబంట్ల గోపికృష్ణ, జనసేన నాయకలు దేవిశెట్టి కరుణ, బేరా దుర్గా ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, నల్లమిల్లి రాజేష్ రెడ్డి, వల్లూరు శ్రీనివాస్, తదితర్లు పాల్గొన్నారు.



# ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేసిన తాహసిల్దార్

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 30:** మండలంలోని గొరగొమ్మి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల లో నిర్వహిస్తున్న మధ్యాహన్న భోజనం పథకం పరిశీలించి, మెనూ ప్రకారం పథకం నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే వెంకటేశ్వర్లు దొర పాల్గొన్నారు.



# జాతీయ నేత్రదానంపై అవగాహణ ర్యాలీ

- రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది.





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.30:** మండలంలోని రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం వైద్యశాలసిబ్బంది.జాతీయ నేత్రదానం పక్షోస్తావ అందతవ్వంపై అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్,అనిల్,కుమార్,మాట్లాడుతూ అన్ని దానములు కన్నా నేత్రదానం మిన్న,కంటి చూపులేనివారికి చూపును ప్రసాదించాలని,ఆయనకోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్,పి సమీరా,పి.భద్రకాళి,పి.హెచ్.ఎన్.ఎం. ఎం.పున్నమ్మ , శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# హిందువులంతా సమైక్యంగా ఉండాలి





**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 30:** సమాజంలో హిందువులంతా సమైక్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశ్వహిందూ పరిషత్ హిందూ సమ్మేళనంలో వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లిపూడి రామాలయంలో విశ్వహిందూ పరిషత్ హిందూ సమ్మేళనం జరిగింది.
ఈ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మందిర అర్చక పురోహితులు శివశంకర్, చిక్కం సత్యనారాయణ, భావనారాయణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో భారతదేశ ఆధ్యాత్మిక దేశమని, భారతదేశంలో ఉన్న వారంతా హిందువులం అన్న భావం మర్చిపోయారని, మన మతం వదిలి పరమతంలోకి వెళ్లడం భారతదేశానికి శత్రువునీ తయారు చేయడమేనని వారన్నారు. సాంప్రదాయ పండుగలు ఎలా చేయాలో చూపించింది హిందూ మతమేనని,
రాముడు జన్మించిన భూమిపై అరాచకాలు అసమానతలకు చోటు ఇవ్వకుండా హిందువులు ప్రవర్తించాలని వారు సూచించారు. గ్రామంలో ఉన్న దేవాలయాలకు ఒక్కరోజైనా వెళితే హిందుత్వం పెరుగుతుందని తెలిపారు.
సనాతన ధర్మం కోసం హిందువులు అహర్నిశలు పాటుపడాలనీ అన్నారు.
ఈ సమావేశంలో మండల ప్రఖండ కార్యదర్శి వై ప్రసాద్, జిల్లా గోరక్షణ ప్రముఖ సన్యాసిరావు, బిజెపి మండల బీసీ సెల్ మోక్ష కడారి కృష్ణమూర్తి, సురేష్, అవసరాల సత్య వేణు గోపాల రామచంద్రరావు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# వార్డెన్ ఏఎన్ఎం సస్పెన్షన్

**మారేడుమిల్లి/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 30:** మారేడుమిల్లి మండలం బొదులూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న ఎయన్ యం కొమరం రామలక్ష్మి, వార్డెన్ బి.మంగయమ్మను సస్పెండ్ చేస్తున్నట్టు రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సాయంకాలం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వారి ఆదేశాల మేరకు మారేడుమిల్లి మండలం బొదులూరు గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్న ఎయన్ యం. కొమరం రామలక్ష్మి, వార్డెన్ బి. మంగయమ్మను సస్పెండ్ చేస్తున్నట్టు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి





• ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 30:** పర్యావరణం కాపాడుకునే విధంగా ప్రతి గ్రామంలో మొక్కలు పెంచాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బాలురు గురుకుల పాఠశాల ఆవరణలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి ద్వారా ప్రాజెక్ట్ అధికారి వివిధ రకాలైన వేప, కొండ మామిడి, రావి, నేరేడు తదితర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని వివిధ పాఠశాలల్లో, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా ప్రతి వ్యక్తి మొక్కలు నాటాలని ఆయన అన్నారు. మన గ్రామంలోని, మన మండలంలోని, మన డివిజన్ కేంద్రం లోని పర్యావరణాన్ని మన వంతు కాపాడుకునే విధంగా అందరం కలిసికట్టుగా మొక్కలు నాటే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ కె. శ్రీవాణి, ఫారెస్ట్ రేంజ్ అధికారిని ఉషారాణి, సర్పంచ్ యం. బొజ్జయ్య, ఏపీఆర్ ప్రిన్సిపాల్ ఎలిషా,సెక్షన్ అధికారి యస్. కృష్ణ, బీట్ అధికారి విజయదుర్గ, వైల్డ్ లైఫ్ యాంటీ కోచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రారంభం

• జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 30 :** సెప్టెంబర్ 2వ తేదీన జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రారంభించడం జరుగుతుందని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ తెలిపారు. శుక్రవారం జగ్గంపేట జనసేన పార్టీ కార్యాలయం నుంచి పత్రిక ప్రకటన విడుదలైంది. తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆకలి అన్న ప్రతి ఒక్కరి కడుపు నింపిన మహాతల్లి డొక్కా సీతమ్మ అన్నారు. ఆ మహాతల్లి సీతమ్మను ఆదర్శంగా తీసుకొని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆలోచనల మేరకు జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జగ్గంపేటలో ప్రతి సోమవారం సంత భారీగా జరుగుతుందని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సంత కోసం వచ్చే కొనుగోలుదారులు, అమ్మకందారులు, ప్రజలు భోజనానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన తాను ప్రతి సోమవారం జగ్గంపేటలో డొక్కా సీతమ్మ పేరు మీద క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చామన్నారు. ఇది ఒక్క రోజుతో ఆగిపోయే కార్యక్రమంగా కాకుండా ప్రతి సోమవారం నిర్విరామంగా కొనసాగుతుందని తుమ్మలపల్లి రమేష్ వెల్లడించారు.



# ఆగస్ట్ 31న నూరు శాతం పించన్ల పంపిణీకి కార్యాచరణ

• నగరపాలక సంస్థ కమిషనర్ భావన



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 30 :** కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలోని 30,210 మంది పింఛనుదారులకు సెప్టెంబర్ నెల ఒకటో తేదీన అందజేయాల్సిన పింఛను సొమ్మును ఒకరోజు ముందు అంటే.. ఆగస్టు 31వ తేదీనే పంపిణీ చేయనున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు కమిషనర్ తెలిపారు. ఆగస్ట్ 31వ తేదీ శనివారం రోజునే నూరు శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్టు కమిషనర్ భావన తెలిపారు.అందుకోసం 50 మంది పింఛనుదారులకు ఒక కార్యదర్శిని నియమించామని పేర్కొన్నారు. 31వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచే పింఛనుదారుల ఇంటికి నేరుగా వెళ్లి పింఛను అందజేసేలా కార్యచరణ రూపొందించామని కమిషనర్ తెలిపారు. మొత్తం 638 మంది సచివాలయ సిబ్బందిని పింఛన్ల పంపిణీలో భాగస్వాములవుతారని తెలిపారు. ప్రతి ఒక్క పింఛనుదారుడు ఇంటి వద్దే అందుబాటులో ఉండి పింఛను సొమ్ములు అందుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన కోరారు.

# మండపేట లో వచ్చే నెల 3 న జాబ్ మేళా.




**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 30:** డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 3న జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మండపేట నియోజవర్గం లోని మారేడుబాక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 3న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అధికారి పి లోకమాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అధికారి పి లోకమాన్ మాట్లాడుతూ జాబ్ మేళాలో దాదాపు మూడు కంపెనీలలో సుమారు 410 పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ బి.టెక్ ఫార్మసీ పీజీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు వినోద్ 8099183854, రాజేంద్ర 824 7645389, రాజకుమార్ 8121838392 లను సంప్రదించాలని ఆయన కోరారు.

# జన్ మన్ ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం



**మారేడుమిల్లి/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 30:** ఏజెన్సీలోని పివిటీజీలకు జన్ మన్ పథకం ద్వారా జీవనోపాదులు మెరుగుపరిచే విధంగా వివిధ రకాలైన మౌలిక సదుపాయాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. శుక్రవారం మారేడుమిల్లి మండలం మారుమూల గ్రామమైన ఎ.యం. కోట గ్రామసచివాలయంలో పివిటీజీలకు మౌలిక సదుపాయాలు. జీవన ఉపాధులు ఏర్పాటు చేసే గ్రామ సభకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు కట్టా సింహాచలం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని పివిటిజిలకు రహదారులు, కరెంటు సౌకర్యం, జీవన ఉపాధులు ఏర్పాటు చేయటం, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డు ఏర్పాటు చేయడం, త్రాగునీరు ఏర్పాటు చేయడం, గృహాలు ఏర్పాటు చేయడం,వైద్య సేవలు అందించే విధంగా భారత ప్రభుత్వం జన్ మన్ పథకం ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ప్రతి గ్రామంలోని పివిటిజలను గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రఘునందన్, డి ఎల్ డి ఓ కె. కోటేశ్వరరావు, ఎంపీడీవో వీర కిషోర్, ఉపాధి పథకం ఏపీవో రెడ్డి బాబు, ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

## వేళంగిలో వృద్ధురాలిపై అత్యాచారం

**కరప, పెన్ పవర్, ఆగష్టు 30:**ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన కరప మండలంలో వేళంగిలో జరిగింది. అత్యాచారం కాదు, తాగిన మత్తులో కత్తితో దాడిచేసి, గాయపరచాడంటున్నారు. విచారణలో అసలు విషయం తేలాల్సి ఉంది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపి కథనం మేరకు వేళంగిలోని కరణంగారి వీధిలో 85 ఏళ్ల వృద్ధురాలు తన సోదరితో కలిసి ఉంటోంది. సోదరి ఊరెళ్లడంతో వృద్ధురాలు ఒంటరిగా ఉంది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆదే గ్రామానికి చెందిన నొక్కు వెంకటరమణ వృద్ధురాలి ఇంట్లోకి వెళ్లి ఆమెపై ఈ అఘాత్యానికి పాల్పడినట్టు స్థానికులు అంటున్నారు. శుక్రవారం ఉదయం బాధితురాలు మూలుగుతున్నట్టు వినపడటంతో చుట్టుపక్కలవారు వెళ్లి చూసేసరికి శరీరంపై రక్తపు గాయాలు ఉన్నాయి. ఇళ్లంతా ట్యూబులైటు బద్దలకొట్టిన ముక్కలు ఉన్నాయి. వెంటనే స్థానికులు కరప పోలీసులకు సమాచారం అందించారు. కాకినాడరూరల్ సీఐ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో కరప ఇన్చార్జ్ ఎస్ఐ కె.రామారావు నిందతుడు వెంకటరమణను అదుపులోకి తీసుకుని, బాధితురాలిని చికిత్సకోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. కరప ఏఎస్ఐ జి.ప్రసన్నకుమార్, సిబ్బందితో ఘటనాస్థలానికెళ్లి జరిగిన ఘటనపై స్థానికులను వివరాలు అడిగితెలుసుకున్నారు. అయితే అత్యాచారం జరగలేదని, నిందితుడు తాగిన మత్తులో వృద్ధురాలిపై కత్తి దాడిచేసి ఉంటాడని స్థానికలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా రాయవరం పోలీసు స్టేషన్ పరిధిలో నిందితుడు ఇదేతరహా నేరానికి పాల్పడిన కేసు ఉన్నట్టు అంటున్నారు. నిందితుడు మద్యం సేవిస్తే సైకోలా ప్రవర్తిస్తుంటాడని అక్కడివారంటున్నారు. నిందితుడి భార్య కువైట్లో ఉంటుండగా, ఇద్దరు పిల్లలతో వేళంగిలో ఉంటున్నట్టు గ్రామస్తులు తెలిపారు. కూర్చుంటే లేవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలిపై దారుణానికి ఒడికట్టిన మానవరూపంలో ఉన్న కిరాతకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు. బాధితురాలు తెలిపే వివరాలనుబట్టి నిందితుడుపై కేసు నమోదుచేస్తామని ఏఎస్ఐఐ ప్రసన్నకుమార్ తెలిపారు.

## పిఠాపురం ఆడపడుచులకు చీరల పంపిణీలో పాల్గొన్న తుమ్మలపల్లి చందు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 30:** శ్రావణమాసం నాల్గవ శుక్రవారం పిఠాపురం శ్రీపాదగయ పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆడపడుచులకు 12 వేల చీరలు, పసుపు కుంకుమ, గాజులు, అమ్మవారి రూపు పంపిణీ చేయించడంతో వాటిని అందుకోవడానికి వేలాది మహిళలు హాజరయ్యారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఈ సంవత్సరం పవన్ కళ్యాణ్ వైభవంగా ఈ కార్యక్రమాన్ని జరిపించారంటూ మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత తుమ్మలపల్లి చందు పాల్గొని మహిళలకు పసుపు, కుంకుమ, చీర కానుక అందజేశారు.

## ఆన్ లైన్ హాజరు తప్పనిసరి

- ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,ఆగస్టు 30:** విద్యార్థులు ఉపాధ్యాయులు సంబంధించి ఆన్లైన్ హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు ఆదేశించారు శుక్రవారం రంపచోడవరం లోని ఆశ్రమ బాలికల పాఠశాల ను సందర్శించారు. ఉపాధ్యాయుల హాజరు 17/19 గాను విద్యార్థుల హాజరు 417/434 గాను హాజరును గుర్తించి నూరు శాతం హాజరు నమోదయ్యే విధంగా చూడాలన్నారు .సెల్ఫ్ అసెస్మెంట్ ఎగ్జామినేషన్ నిర్వహణతీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నవి. ఉపాధ్యాయులందరూ ప్రతిరోజు సకాలంలో ఫేషియల్ హాజరు వేయవలెనని అలాగే విద్యార్థుల యొక్క హాజరు కూడా 100% ఆన్లైన్ నందు నమోదు చేయవలెనని సూచించారు. ఉపాధ్యాయులందరూ లెసన్ ప్లాన్స్ డైరీలు రాయవలెనని స్కూల్ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. సామర్థ్యాలయందు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇవ్వవలెనని ప్రధానోపాధ్యాయుల ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం మెనూ ప్రకారంగా అమలు చేయవలెనని, మరుగుదొడ్లు, వంటశాలలు పరిశుభ్రంగా ఉండేటట్లుగా చూడవలెనని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27 నుండి సెల్ఫ్ అసైన్మెంట్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో రంపచోడవరం, చింతూరు డివిజన్ పరిధిలో గల 920 పాఠశాలలో 56,414 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారన్నారు.

# మంత్రి సుభాష్‌పై ఆరోపణలు తగవు

- ఇసుక దొంగలను కాపాడేందుకే
- సూర్యప్రకాశ్‌ప్రయత్నం
- వైసీపీ నేతలు నిజాలు తెలుసుకోవాలి
- టీడీపీ నాయకులు వైసీపీ నేతలకు హితవు



**కాజులూరు, పెన్‌పవర్,ఆగస్టు30:** రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోని ఎల్లసావరం జగనన్న కోలనీలో ఇటీవల జరిగిన ఇసుక దొంగలు మంత్రి అనుచరులే అంటూ వైసీపీ ఇన్ ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై మీడియా ముఖంగా ఘాటు వ్యాఖ్యలు చేయడంతో నియోజకవర్గంలో ఇసుకదుమారం రేగింది.సూర్యప్రకాశ్‌కు కౌంటరర్‌గా నియోజకవర్గంలో కూటమి నేతలు శుక్రవారం గొల్లపాలెం గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వల్లు అర్జనరావు,కోట తాతబ్బాయి,వీరబ్రహ్మం మాట్లాడుతూ ఇటీవల రామచంద్రపురం వైసీపీ ఇన్ చార్జి పిల్లి సూర్యప్రకాశ్ మంత్రి సుభాష్‌పై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని వారు తీవ్రంగా ఖండించారు.ప్రజలముందు మాట్లాడేటప్పుడు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వల్లు అర్జనరావు హితవు పలికారు.మంత్రి సుభాష్‌పై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే కూటమి నేతలు ఉపేక్షించరని కోట తాతబ్బాయి హెచ్చరించారు.మీరు ఎవరైతే ఇసుక దొంగలు అంటున్నారో వారంతా మీ దగ్గర ట్రైయినింగ్ తీసుకున్నవారే అంటూ వనం వీరబ్రహ్మం చురకలు అంటించారు.జగనన్న కోలనీలో ఇసుక దోపిడీకి పాల్పడిని ఇసుక దొంగలను కాపాడుకునేందుకే సూర్యప్రకాశ్ ప్రయత్నిస్తున్నారన్నారు.మంత్రి సుభాష్ ఇమేజ్‌ను దెబ్బతీ సేందుకు వైసీపీ కుట్ర చేస్తుందన్నారు.రామచంద్రపురం ప్రజలు సుభాష్‌తో అభివృద్ధి జరుగుతాదనే నమ్మకంతో నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరథం పట్టారని పెంకే అప్పారావు గుర్తుచేశారు.మంత్రి ఎంతో మందికి సాయం అందిస్తూ,నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పేపకాయల బాబ్జీ, పెంకే అప్పన్నపితాని సూరసేనుడు,టీడీపీ, జనసేన నాయకలు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత





- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 30:**పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోక్స్ పేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్ అన్నారు. 75వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలములోని మొల్లేరులో గ్రీన్ క్రెడిట్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను వివరించారు. మొక్కల పెంపకం అంటే విదేశీ మొక్కలు పెంచడం కాకుండా స్థానికంగా లభించే నేరేడు, రావి, గానుగ, మామిడి మొక్కలను పెంచడం వల్ల ప్రకృతిని పరిరక్షించడం జరుగుతుందన్నారు. టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ప్రత్యేకంగా ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుజాత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నూకరాజు, వరలక్ష్మి, అప్పారావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు దుర్గా శ్రీను, జగదీష్, మనోహర్ ,పద్మ, సుభద్ర ,గ్రామ పెద్దలు కొండబాబు, సింహాద్రి, రాంబాబు, కృష్ణ, వీర్రాజు ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలి.

- టిడిపి మండల నాయకులు కార్యకర్తలు



**వి.ఆర్.పురంపెన్.పవర్.ఆగస్టు.30**వి .ఆర్.పురం మండలం రేఖ పల్లి తెలుగు దేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యదర్శి బురక కన్నారావు అధ్యక్షతనలోజరిగింది.ఈసందర్భంగా టిడిపిమండల
అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు మీ వైసిపి ప్రభుత్వం మే అధికారంలో ఉన్నది. కదా పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఖర్చు పెట్టకుండా దారి మళ్ళించింది. మీ ప్రభుత్వం కాదా?ఇప్పుడు మీరు మళ్ళీ మా కూటమి ప్రభుత్వం పై అవాక్కులు చవాకులు మాట్లాడటం సరైన పద్ధతి కాదు. ఎందుకంటే మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా పూర్తి అవ్వలేదు.కానీ మీరు మా కూటమి ప్రభుత్వం పై పోలవరం ప్రాజెక్టు మీద ఉన్న శ్రద్ధ నిర్వాసితుల మీద చూపించమని,మాట్లాడడం మీ వైసీపీ నాయకుల విజ్ఞాతకే వదిలేస్తున్నాము.మేము మా కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు న్యాయం చేయటానికి సిద్ధంగానే ఉన్నాము.గతం లో మీ వైసీపీ ప్రభుత్వంలో మీరు అనగా పిట్టారామారావు సర్పంచ్.గా ఆర్.అండ్.ఆర్. నెంబర్ గా ఉన్నారు కదా?
అప్పుడు మీరే దగ్గరుండి ప్రజలకు ఇంటి వెలివేసన్ చేయించింది.మీరే కదా! ఇప్పుడు మళ్ళీ మన వి.ఆర్.పురం మండలం లో జరిగిన పోలవరం ప్రాజెక్టు ఈ ముంపు గ్రామాల ఇట్టి వెలివేషన్ లో తక్కువ పడ్డాయని మీరు ఎలా మాట్లాడుతున్నారు.మీ వైసిపి ప్రభుత్వం లో చేసిన తప్పులు కదా మరి మా కూటమి ప్రభుత్వం పై లేని పోని ఆరోపణలు చేయటం మానుకోవాలని,వి.ఆర్.పురం మండల కూటమి నాయకులు ఖండించారు.
ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి,మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావ్,అరకు పార్లమెంటరీ కార్యదర్శి పాయం రామారావు,మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,బూత్ కన్వీనర్ రేవు సింహాచలం,బొర్ర సూరి,బొర్రా ఆదినారాయణ,బింగి విష్ణుమూర్తి,మోదుగు వెంకన్న బాబు,ముత్యాల శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## పురిటిలో బిడ్డ ప్రాణాలను కాపాడిన మంత్రి లోకేష్

- -కార్యకర్త బిడ్డ ప్రాణాపాయ స్థితిలో
- -4 లక్షల14 వేలు మంజూరు చేసి ప్రాణాలను కాపాడిన లోకేష్



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 30.**కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ భార్య శ్రీలత ఈనెల 22 న పురిటి నొప్పులతో బాధపడుతుండగా భద్రాచలంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొని వెల్లగా పండంటి బాబుకు జన్మనిచ్చింది.డెలివరీ అయిన వెంటనే బాబు ఉమ్మ నీరు లంగ్స్ కు పట్టడంతో బాబు పరిస్థితి సీరియస్ అయింది. అక్కడి డాక్టర్లు వెంటనే ఖమ్మం రిఫర్ చేశారు.ఖమ్మం లోని అంకుర హాస్పిటల్ కు తీసుకొని వెళ్లారు. అక్కడి వైద్యులు బాబుకి 5 లక్షలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులకు చెప్పారు.బీద స్థితిలో ఉన్న తల్లిదండ్రులు దిక్కుతోచని అయోమయ పరిస్థితిలో స్థితిలో ఉన్నారు.విషయం తెలుసుకున్న అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ ఈ విషయాన్ని ఐటి మరియు విద్యాశాఖ మంత్రి అయినా లోకేష్ తెలియపరచడంతో తక్షణం స్పందించి 4 లక్షల14 వేలు మంజూరు చేశారు.ఆపరేషన్ చేయడంతో తల్లి బిడ్డ క్షేమం.కార్యకర్తకు కష్టం వచ్చిందని తెలిసిన వెంటనే స్పందించి కార్యకర్త బిడ్డ ప్రాణాలను కాపాడిన లోకేష్ కు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యుత్ కారు దగ్ధం!

తృటిలో తప్పించుకున్న: ఎంపీపీ వాసురెడ్డి



**పెనుమంట్ర,పెన్ పవర్,ఆగస్టు-30:**మండలంలోని బ్రాహ్మణచెర్వు వద్ద పెనుమంట్ర మండల పరిషత్ అధ్యక్షులు కర్రి కర్రి వెంకట నారాయణ (వాసు) రెడ్డి విద్యుత్ కారు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నికి ఆహుతి అయింది. అయితే ఈ ప్రమాదంలో తృటిలో తప్పించుకున్నారు. వివరాలు ప్రకారం పాలకొల్లులో స్వంత పనులు ముగించుకొని ఎంపీ పీ వాసు రెడ్డి తమ స్వగ్రామం ఎస్. ఐ. పర్రు స్వంత ఎలక్ట్రికల్ కార్ నడుపుకుంటూ ఒక్కరే వస్తున్నారు. గురువారం రాత్రి 11 గంటలు దాటాక బ్రాహ్మణ చెర్వు పిల్ల కాల్వ మలుపు వద్ద కార్ లో మంటలు రేగడంతో వెంటనే అప్రమత్తం అయిన కారు నిలిపివేసి దిగిపోవడంతో ప్రమాదం నుండి బయట పడ్డారు. కార్లో షాట్ సరక్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. కాసేపటికి అత్తిలి నుండి ఫైర్ ఇంజన్ వచ్చి, మంటలు అదుపులోకి తెచ్చారు. కారు విలువ రూ.15.00 లక్షలు అని ఆయన చెప్పారు. ఎంపీపీ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఈ ఘటనకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం మండలం లోని పలువురు ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ పాలక సభ్యులు, అధికారులు, ప్రజలు వాసు రెడ్డి ని పరామర్శించారు.

## మార్టేరులో వన మహోత్సవం



**పెనుమంట్ర,పెన్ పవర్,ఆగస్టు-31:**మండలంలోని మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రమంతా పచ్చదనంతో కళకళలాడాలని ప్రధానోపాధ్యాయులు చిర్ల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జాలెం చిన్న చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించడంలో మరియు పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షించడంలో మొక్కలదే ప్రధాన పాత్ర అని అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ జాలెం చిన్న మాట్లాడుతూ అందరూ మొక్కలు నాటడం ద్వారా వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎన్ జీ సి జిల్లా కో-ఆర్డినేటర్ మరియు స్కూల్ బయాలజీ సార్ అయిన వై.రవీంద్ర సమన్వయకర్తగా వ్యవహరించగా పాఠశాల ఉపాధ్యాయులు బి నాగ దుర్గాదేవి , కే నరసింహారెడ్డి, సిహెచ్ వెంకట నరేంద్ర, సిహెచ్ లక్ష్మీ శైలజ,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .